మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శుక్రవారం | 17 | ఏప్రిల్ | 2026 పేజీలు : 12

# రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్టణం , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17, 18వ తేదీల్లో విశాఖపట్టణంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన ఉన్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం సమీక్షించారు. అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 17వ తేదీ రాత్రికి ఆయన విశాఖపట్టణం చేరుకొని, 18వ తేదీ ఉదయం నుంచి విశాఖపట్టణంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఎండాడ పరిధి రుషికొండ ఇస్కాన్ టెంపుల్ వెనుక భాగంలో నిర్మించతలపెట్టిన జ్యూడీషియల్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరుగుతుందని, దీని నిర్వహణలో జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రోటోకాల్, భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, వసతి ఇతర ఏర్పాట్లలో లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫస్ట్ ఏడీజే ఎం. వెంకట రమణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



2వ పేజీలో

విద్యార్థుల భవిష్యత్ ఉన్నత శిఖరాలకు చేరలంటే

## ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి



2వ పేజీలో

## తాడి తరలింపుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

**పరవాడ , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామం తరలింపుకు భూ పరిశీలన చేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్



2వ పేజీలో

## పూడి శ్రీహరిని బలవంతంగా అరెస్టు చేయడం తగదు

వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు

# నగర నిత్య పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుధ్య విధులు నిర్వహించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



2వ పేజీలో

**విశాఖపట్నం , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** నగర నిత్య పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించేలా జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తూర్పు జోన్ 21వ వార్డు పరిధిలోని పాత సిబిఐ డౌన్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను తూర్పు జోన్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులే కీలకమని, నిత్యం నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు



# పూడి శ్రీహరిని బలవంతంగా అరెస్టు చేయడం తగదు

ఒకటి తరువాయి

విశాఖపట్నం , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన (మీడియా విభాగం) కార్యదర్శి పూడి శ్రీహరిని మఫ్టీలో వచ్చిన పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకెళ్లిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామనీ విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు కేకే రాజు అన్నారు. మాజీ ముఖ్య మంత్రి పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ ని కలిసి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో శ్రీహరిని మార్గమధ్యలో అడ్డగించి, ఏ స్టేషన్‌కు చెందిన వారు, ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారో చెప్పకుండా బలవంతంగా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆయన ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, కనీసం ఇంటికి వెళ్లి రావడానికి కూడా అవకాశం ఇవ్వకుండా దౌర్జన్యంగా వ్యవహరించారన్నారు. శ్రీహరిని ఎక్కడికి తీసుకెళ్లారన్న సమాచారం ఇవ్వలేదు. తర్వాత కొంతమంది పోలీసులు శ్రీహరి నివాసంపై దాడి చేసి, బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి సోదాలు నిర్వహించారు. ఇంట్లో ఉన్న సహాయకుణ్ని బెదిరించి బయటకు పంపించడం, సోదాల సమయంలో ఎవ్వరినీ లోపలికి అనుమతించకపోవడం, పార్టీ ప్రజాప్రతినిధులను కూడా అడ్డుకోవడం వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధం. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. అక్రమ కేసులు, అరెస్టులతో ప్రతిపక్షాన్ని అణగదొక్కే ప్రయత్నం జరుగుతోంది. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీహరిని ఈ విధంగా అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య. పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ, పూడి శ్రీహరిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నగర నిత్య పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుధ్య విధులు నిర్వహించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

ఒకటి తరువాయి

నిర్ణీత సమయానికే విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని అందుకు జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు బాధ్యతగా పారిశుధ్య కార్మికులచే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య కార్మికులు హాజరు తప్పనిసరిగా చూడాలని, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లపై పారిశుధ్య కార్మికులకు పూర్తి అవగాహన కలిగి ఉండేలా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. నివాసితులు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేస్తే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వార్డులో, రోడ్డు మార్గంలోను, బహిరంగ ప్రదేశాలలో భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే వెంటనే ఆ వ్యర్థాలను వార్డ్ సచివాలయం ప్లానింగ్ కార్యదర్శులు ద్వారా తరలించే ప్రక్రియ చేపట్టాలని , భవన నిర్మాణం వ్యర్థాలు వేసే యజమానుల నుండి అపరాధ రుసుములు వసూలు చేయాలని ఆదేశించారు. నిత్యం నిర్ణీత సమయానికే క్లాప వాహనాలు విధులకు వచ్చి చెత్త సేకరణ చేస్తున్నాయని స్థానికులను ఆరా తీశారు. తదుపరి ఆ మార్గంలో వస్తున్న క్లాప్ వాహనాన్ని ఆపి క్లాప్ వాహనంపై ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన విజిల్స్ సిస్టం, మైక్ అనౌన్స్మెంట్ ఎందుకు వినియోగించలేదని డ్రైవర్ పై,లోడర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకపై ప్రజల అవగాహన కొరకు డోర్ టు డోర్ వ్యర్థాలు సేకరణకు వెళ్ళినప్పుడు మైకు సిస్టం తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారి బి. ప్రసాద్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు, వార్డు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

# తాడి తరలింపుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

ఒకటి తరువాయి

జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు తాడి ప్రజల కల నెరవేరుస్తానని దశాబ్దాల కాలంగా ఎన్ని ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాకుండా ఉండిపోయిన తాడి ప్రజల గ్రామ తరలింపు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని పంచకర్ల రమేష్ బాబు హామీ ఇచ్చారు బుధవారం తాడి తరలింపు కోసం అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయడం కోసం పెద ముసిడి వాడ పంచాయతీలో కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ తాను 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఉండగా దాదాపు తాడి తరలింపుకు కావలసిన చర్యలన్నీ చేపట్టానని, అయితే తరువాత వాటిపై ఎటువంటి చర్యలు జరగలేదన్నారు. ఇప్పటికీ మూడు ప్రభుత్వాలు మారిన ఆ సమస్య అలాగే ఉండిపోయింది అన్నారు. మళ్లీ 2024 ఎన్నికల్లో తన ఇచ్చిన హామీకి కట్టుబడి ఇప్పటికీ ఈ విషయంపై అసెంబ్లీలో మూడు సార్లు ప్రస్తావించానన్నారు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జిల్లాల వారీగా జరిగిన సమావేశంలో కూడా తాను తొలి ప్రాధాన్యతగా తాడి తరలింపు విషయాన్ని గుర్తు చేశానన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో సమావేశాలు నిర్వహించమని, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర తో కలిసి ఈ విషయంపై పలుమార్లు చర్చించడం కూడా జరిగిందన్నారు. అయితే తాడి తరలింపుకు కావలసిన స్థలం ఒకే చోట ఉండాలని ఉద్దేశంతో పెదముసిడి వాడ పంచాయతీలో స్థలాన్ని పరిశీలించడం జరుగుతుందని, అయితే ఇక్కడ అణువుగా కొంత స్థలమే ఉన్నప్పటికీ ఆర్డీవో , తహసీల్దార్ వంటి ఉన్నత అధికారులతో స్థల పరిశీలన చేసి కొండ ప్రాంతాన్ని చదును చేసి ఒకే చోట అర్హులందరికీ స్థలాలు కేటాయించాలని భావిస్తున్నట్లు అని తెలియజేశారు. తాడిలో ప్రతి నిర్వాసితుడికి అన్ని సౌకర్యాలతో సురక్షితంగా ఇక్కడికి తరలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రం ఎంత ఇబ్బంది అయినప్పటికీ సుమారు 500 కోట్ల వ్యయంతో ఈ తరలింపు ప్రక్రియ చేపడుతుందన్నారు. తాడిలో అనర్హులను ఏరివేసే పని అక్కడి ప్రజలే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరవాడ మండల రెవెన్యూ అధికారి అరుణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ నీల బాబు , మాజీ జెడ్పిటిసి సభ్యులు పైలా జగన్నాథ రావు , సీనియర్ నాయకులు పంచకర్ల ప్రసాద్ రావు , మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు , వియ్యపు చిన్న, మండల ప్రధాన కార్యదర్శి కరణం నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బుగిడి రామ గోవింద రావు మాజీ సర్పంచులు చింతకాయల ముత్యాలు , మోటూరు సన్యాసి నాయుడు బొడ్డపల్లి అప్పారావు, తదితర పరవాడ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి

ఒకటి తరువాయి

అనకాపల్లి , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలి పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఫలితాలు తక్కువగా వచ్చిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల నేపథ్యంలో గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి), మోడల్ స్కూల్స్ , సాంఘిక , గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన పాఠశాలలను అభినందించారు. తక్కువ ఉత్తీర్ణత నమోదైన కళాశాలల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అందుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో నమోదైన ఉత్తీర్ణత శాతాన్ని గత ఏడాదితో పోల్చి చూశారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం త్వరలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల్లో ఆశించిన ఫలితాలు సాధించని విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, వారికి మానసిక, మనో ధైర్యాన్ని ఇచ్చేందుకు కౌన్సెలింగ్ సెషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.రాబోయే విద్యా సంవత్స రంలో ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు వినోద్ బాబు, జిల్లా సాంఘిక , గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ శాఖ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు జేసీ

పార్వతీపురం , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :: జిల్లాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగడానికి వీలు లేదని, ఒకవేళ ఏవైనా పొరపాట్లు జరిగితే, దానికి సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అధికారులకు వెరిఫికేషన్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉన్నా లేదా అవగాహన లోపం ఉన్నా, వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. ఎటువంటి సందేహం ఉన్నా నిస్సంకోచంగా తహశీల్దార్ లేదా ఆ పై అధికారులను సంప్రదించ వచ్చని జేసీ స్పష్టం చేశారు. ప్రతి అంశంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతోందని, ఎటువంటి అస్పష్టతకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పనిలో నిర్లక్ష్యం వహించి, వెరిఫికేషన్ లో తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనల ప్రకారం కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జేసీ తేల్చిచెప్పారు.

## 2026 ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ వివేకానంద విద్యార్థులు



**చోడవరం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** చోడవరం శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు 2026 ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారు. ఈ ఫలితాల్లో భాగంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సిహెచ్. శిరీష 1000 మార్కులు గాను 989 మార్కులు సాధించి, అనకాపల్లి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే 1000 మార్కులకు గాను జే. లాస్యశ్రీ 984, కే.తేజస్విని 983 మార్కులతో తమ సత్తాను చాటారు. అనకాపల్లి జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన సిహెచ్. శిరీషను, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ. రామారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సంతోష్ కుమార్,ఏవో సిహెచ్. దేముడు నాయుడు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందాలి

### - పియూసి చైర్మన్ఎమ్మెల్యే కూన రవికుమార్



**అమరావతి /శ్రీకాకుళం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ (పీ యూ సి ) సమావేశం గురువారం అమరావతిలోని వెలగపూడి శాసనసభ కార్యాలయంలో ఆముదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించబడింది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ సంస్థల గత ఐదేళ్ల ఆదాయ, వ్యయాలు, వార్షిక నివేదికలు మరియు సాధారణ కార్యకలాపాలను సమీక్షించేందుకు ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సమావేశంలో మొదటగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ , ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్మెంట్ కంపెనీ లిమిటెడ్ , ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థల పనితీరును కమిటీ సభ్యులు పరిశీలించారు. సమావేశంలో ఆయా సంస్థల ఉన్నత అధికారులు హాజరై తమ సంస్థల ప్రగతి, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై కమిటీకి వివరణ ఇచ్చారు. కమిటీ సభ్యులు సంస్థల పనితీరుపై ప్రశ్నలు అడిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సూచనలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పియుసి కమిటీ సభ్యులైన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన మరియు పియుసి అధికారులు పాల్గొన్నారు.

## మౌంటెన్ డ్యూ కొత్త ప్రచారకర్తగా మహేష్ బాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ప్రముఖ శీతల పానీయాల బ్రాండ్ 'మౌంటెన్ డ్యూ' (పెప్సీకో ఇండియా) తన సరికొత్త ప్రచార చిత్రాన్ని (టీ వీ సీ) సూపర్ స్టార్ మహేష్ బాబుతో విడుదల చేసింది. "డర్ కే ఆగే జీత్ హై" (భయాన్ని జయిస్తేనే విజయం) అనే నినాదంతో సాగే ఈ యాక్షన్ ప్యాక్డ్ అడ్వర్టైజ్మెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో రూపొందిన ఈ ప్రకటనలో మహేష్ బాబు సాహసోపేతమైన విన్యాసాలు చేస్తూ, భయాన్ని ఎదిరించి విజయం సాధించే వ్యక్తిగా కనిపిస్తారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేలా కేవలం రూ. 20లకే 400 మి.లీ పెట్ బాటిల్ ను మౌంటెన్ డ్యూ అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్యాక్‌తో పాటు 1.25 లీటర్ల బాటిల్ రూ. 50కి, 2.25 లీటర్ల బాటిల్ రూ. 90కి అన్ని రిటైల్ మరియు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో లభిస్తాయని ఈ సందర్భంగా పెప్సీకో ఇండియా కేటగిరీ హెడ్ అకాంక్షా దలాల్ చెప్పారు.

## జిల్లా లో వైద్య సదుపాయలపై వైద్య అధికారులు,సిబ్బందితో సమీక్ష సమావేశం

**పాడేరు , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** జిల్లా లో క్షేత్ర స్థాయిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై శాఖల వారిగా వైద్య, ఆరోగ్య శాఖ సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి సమీక్ష. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్, సెకండరీ హెల్త్, ప్రభుత్వ వైద్య కళాశాల, 104 మరియు 108 సేవల అధికారులతో జిల్లా కలెక్టర్ గారు సమీక్షా సమావేశం నిర్వహించి, జిల్లాలో ప్రజారోగ్యం, వైద్య సదుపాయాల మెరుగుదలపై చర్చించి, అధికారులకు పలు సలహాలు సూచనలను జారీ చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు జిల్లాలోని పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈనెల 24వ తేదీలోపు తప్పనిసరిగా పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించాలని,ఇందుకు సంబంధించి వైద్య బృందాలతో ప్రణాళికాలను రూపొందించుకొని బృందాలుగా ఏర్పడి పాఠశాలలను సందర్శించాలని వైద్య పరీక్షలు



నిర్వహించాలని ఆదేశించారు.

**బాలికలకు హెచ్.పి.వి (హ్యూం) వ్యాక్సిన్**

గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఆడపిల్లకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని,దీనిపై తల్లిదండ్రులకు సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్స్, అంగన్వాడి టీచర్స్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.

**మలేరియా నివారణ చర్యలు**

జిల్లాలోని గ్రామాలకు మలేరియా ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. అందుకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని నిర్ణీత గడువు లోపం స్ప్రేయింగ్ పనులు నిర్వహించాలని, ప్రజలందరూ విధిగా దోమతెరలు వినియోగించుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామలలోని ప్రజలకు చైతన్యపరచాలని పేర్కొన్నారు.

**ఆధార్ నమోదు ఫోన్ ద్వారా అనుసంధానం**

జిల్లాలో ఇప్పటివరకు ఆధార్ లేని వారికి కొత్తగా నమోదు ప్రక్రియ చేపట్టాలని, అలాగే ఆధార్ ఉన్నవారులకు తమ ఫోన్ నంబర్‌తో అనుసంధానం (ాఱఅఎఱఅస్త్ర) చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మహమ్మద్ నజీర్ కి ఘన సన్మానం

### టీడీపీ జాతీయ ఉపాధ్యక్షునిగా నియామకంపై హర్షం



**విశాఖపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ నజీర్ ని తూర్పు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ రహమతుల్లా (చిన్ని బాయ్) సీనియర్ నాయకులు కాలేషా బాయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దల చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నజీర్ కి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్ ఆలీ, సమీం, ఎండి బాబ్జి, షేక్ జానీ, ఎండి.ఆలీ, ఎస్. సుభాని, సబ్బీర్ పలువురు స్థానిక నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ స్థాయిలో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, పార్టీ యువనేత, మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు అండగా నిలిచిన రాష్ట్ర మంత్రులకు, జిల్లాలోని శాసనసభ్యులకు పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ రహమతుల్లా మాట్లాడుతూ.. మహమ్మద్ నజీర్ సేవలను గుర్తించి జాతీయస్థాయిలో ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీల పట్ల ప్రత్యేక గౌరవంతో ఈ నియామకం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ముస్లిం మైనార్టీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నజీర్ నాయకత్వంలో పార్టీ మైనార్టీ విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..బాధితులకు ఆర్థిక ఊరట



**ఆనందపురం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందపురం మండలం ఎల్.వి. పాలేనికి చెందిన దన్నాన శ్రీనుకు రూ. 3 లక్షలు, పద్మనాభం మండలం గంధవరం గ్రామానికి చెందిన పిల్లా వెంకటరమణకు రూ. 1 లక్ష, కొమ్మాది ప్రాంతానికి చెందిన బండారు సుబ్బలక్ష్మికి రూ. 70 వేల చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పేద ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వం సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, లొడగల అప్పారావు, కాళ్ల సత్యనారాయణ, లొడగల వెంకట్రావు, లొడగల వెంకటరమణ, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభకు పట్టం బోస్ బాబు సర్టిఫికెట్లు ప్రదానం



**ఆనందపురం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని నేలతేరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరచి విద్యాసంస్థకు గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారి విజయాలను పురస్కరించుకుని ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు బగ్గాం నాగమణి తెలిపిన వివరాల ప్రకారం, జూనియర్ ఇంటర్మీడియట్‌లో 38 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, 23 మంది ఉత్తీర్ణులై 61 శాతం ఉత్తీర్ణత సాధించారు. టి. హాసిని 451 మార్కులు, బి. యామిని శ్రీజ 446 మార్కులు, ఎ. లిఖిత 416 మార్కులతో అగ్రస్థానాల్లో నిలిచారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో 28 మందిలో 25 మంది ఉత్తీర్ణులై 80 శాతం ఫలితాలు నమోదు చేశారు. శ్రీ యామిని 958 మార్కులు, ఎన్. వాసవి 926 మార్కులు, మధులత 917 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ఈ విజయాలను పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలను దత్తత తీసుకున్న ప్రముఖ సామాజిక సేవకుడు, మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ (బోస్ బాబు) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా బోస్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల బాలికలకు విద్య అందించడం సమాజ అభివృద్ధికి పునాది అని, కేజీబీవీ వంటి విద్యాసంస్థలు ఆ దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించి తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. తాను ఎప్పటికప్పుడు పాఠశాల అభివృద్ధికి అండగా నిలుస్తానని, అవసరమైన సౌకర్యాల కల్పనకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రోత్సహించారు.

# చందనోత్సవ దర్శన టికెట్ల కొనుగోలుపై భక్తులకు ముఖ్య గమనిక - దళారుల పట్ల అప్రమత్తత

**సింహాచల, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** సింహాచల అప్పన్న స్వామి వారి అత్యంత పవిత్రమైన చందనోత్సవం పురస్కరించుకుని, భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వారు టికెట్ల విక్రయ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఈ క్రింది సూచనలు జారీ చేయడమైనది: స్వామి వారి చందనోత్సవ టికెట్లు కేవలం ఆన్‌లైన్ (Official Website) ద్వారా మరియు నిర్దేశించిన యూనియన్ బ్యాంక్ (Union Bank), ఎస్‌బీఐ (SBI) శాఖలలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. భక్తులు వీటిని మాత్రమే ఆశ్రయించాలి ?కొందరు దళారులు నకిలీ (Duplicate) టికెట్లను సృష్టించి, అమాయక భక్తులకు విక్రయించి మోసం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. బయట వ్యక్తుల వద్ద గానీ, అనధికారిక కేంద్రాలలో గానీ టికెట్లు కొని మోసపోవద్దు. నకిలీ టికెట్లతో వచ్చే వారికి దర్శనానికి అనుమతి ఉండదు. నకిలీ టికెట్ల తయారీ, విక్రయం మరియు కొనుగోలు చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది: Section 420 IPC (చీటింగ్): మోసం చేయడం మరియు తప్పుదారి పట్టించడం. Section 468 & 471 IPC (ఫోర్జరీ): నకిలీ పత్రాలను సృష్టించడం మరియు వాటిని అసలైనవిగా చలామణి చేయడం. Section 66 (IT Act): కంప్యూటర్ వనరులను ఉపయోగించి చేసే మోసాలు (ఆన్‌లైన్ టికెట్ల విషయంలో). టికెట్లు అమ్మేవారే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా వాటిని కొనుగోలు చేసే వారిపై కూడా చట్టపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మీకు ఎవరైనా దళారులు తారసపడినా లేదా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు తెలిసినా, వెంటనే దేవస్థానం అధికారులకు సమాచారం అందించండి లేదా గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి అక్రమదారులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుంది.ు భక్తులందరూ సహకరించి, అధికారిక మార్గాల్లోనే టికెట్లు పొంది స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము.ు కార్యనిర్వహణాధికారి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలం.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : కేకే రాజు



**ఆనందపురం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని ఆ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన పిల్లా సూరిబాబు గురువారం జిల్లా పార్టీ కార్యా లయంలో కేకే రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిల్లా సూరి బాబు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు తదితరులు కేకే రాజును శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బొకేలు అందజేశారు. అనంతరం కేకే రాజు మాట్లాడుతూ.. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా నాయకులు పనిచేయాలని కోరారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పిల్లా సూరిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రమేయంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు కేకే రాజుకు, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలి - రెవెన్యూ అధికారులకు మంత్రి కింజరాపు ఆదేశం




**నిమ్మాడ, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :**రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలని, 2029 నాటికి ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని పూచించారు, కోటబొమ్మాళి మండలం భవానిపురం గ్రామానికి చెందిన పేద లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడంలో గృహ నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంపై తీవ్రంగా స్పందించిన మంత్రి, పేదల సొంతింటి కలను గత పాలకులు ఛిద్రము చేశారని విమర్శించారు. లబ్ధిదారులకు చెల్లించాల్సిన సుమారు రూ.900 కోట్ల బకాయిలను పెండింగ్‌లో ఉంచడం ద్వారా గృహ నిర్మాణ రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. ఆ బకాయిలన్నింటినీ చెల్లించే బాధ్యతను కూటమి ప్రభుత్వం స్వీకరించిందని స్పష్టం చేశారు. అలాగే, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి పేర్కొన్నారు. ఇకపై అలాంటి పరిస్థితులు రాకుండా సమగ్ర ప్రణాళికతో గృహ నిర్మాణ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. “ఇది పేదల ప్రభుత్వం” అని స్పష్టం చేసిన మంత్రి, పేదలకు న్యాయం చేయడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ముఖ్య బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి పారదర్శకంగా, వేగవంతంగా ఇళ్లను అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు. సమావేశంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, నాలుగు మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సింహగిరిపై ‘చందనం’ సెగ!!

## - వివాదాస్పద వాలంటీర్లకు అగ్రతాంబూలం, - నిబంధనలకు తిలోదకాలు, - అధికారుల ఇష్టారాజ్యం

**ఆనందపురం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** విశాఖలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం వేళ కొత్త వివాదం రాజుకుంది. ముందెన్నడూ లేని విధంగా ఈ ఏడాది సేవా విధుల్లో (వాలంటీర్ డ్యూటీలు) ఆలయ అధికారులు అనుసరిస్తున్న తీరుపై తీవ్ర దుమారం రేగుతోంది. భక్తి భావంతో ఏళ్ల తరబడి సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను పక్కన పెట్టి, వివాదాస్పద చరిత్ర కలిగిన వారికి ‘గర్భాలయ’ విధులను కేటాయించడం వెనుక ఉన్న మర్మమేమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది చందనోత్సవం సమయంలో సామాన్య భక్తుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తించి, అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న ‘వైజాగ్ వాలంటీర్స్’ సంస్థకు మళ్ళీ కీలకమైన ఆలయ లోపల డ్యూటీలు వేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆనాడు భక్తుల ఫిర్యాదులతో మీడియా కోడై కూసినా, అధికారులు మళ్లీ వారికే రెడ్ కార్పెట్ వేయడం వెనుక ఉన్న ‘అంతర్గత’ ఒప్పందాలు ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది. దీనిపై మందిర అర్చక పురోహిత సురక్షా ప్రముఖ్ (వి.హెచ్.పి) నేత పూడి పెద్ది శర్మ తీవ్రంగా మండిపడ్డారు. వివాదాస్పద సంస్థలను వెంటనే విధుల నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడాది పొడుగునా స్వామివారి సేవలో తరించే సీనియర్ స్వచ్ఛంద సంస్థలకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా, అధికారులకు నచ్చిన వారికి, పైస్థాయి ఒత్తిళ్లకు తలొగ్గి కీలక ప్రాంతాల్లో డ్యూటీలు కేటాయించారని ఆరోపణలు వస్తున్నాయి. కేటాయింపుల్లో అధికారుల అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తోందని, భక్తి కంటే ‘వ్యక్తి’ భక్తికే ప్రాధాన్యత ఇచ్చారని వాలంటీర్లు బాహాటంగానే విమర్శిస్తున్నారు. డ్యూటీల కేటాయింపులో అధికారులు కనీస మానవత్వం మరిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 19వ తేదీ రాత్రి 12 గంటలకు వచ్చిన వారు 20వ తేదీ ఉదయం 6 గంటల వరకు (6 గంటలు), మళ్లీ మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు (12 గంటలు) వరుస షిఫ్టులు చేయాలని ఆదేశించడం దారుణం. ముఖ్యంగా మహిళా వాలంటీర్లకు కనీస కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా సదుపాయాలు కల్పించకుండా ఈ విధంగా డ్యూటీలు వేయడంపై



మహిళా సేవకులు నిప్పులు చెరుగుతున్నారు. ఆలయ ఈఓ ఏకపక్ష నిర్ణయాల వల్ల చందనోత్సవం నిర్వహణ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని భక్తులు ఆందోళన చెందుతున్నారు. నిజమైన సేవ చేసే సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హెచ్చరించారు. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు.

# ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయుడు అదృశ్యం



**భీమునిపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** మండలం లోని దొరతోట సమీపంలోని ప్రైవేటు స్కూల్ లో సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వంటాకు శివ (29) అదృశ్యం కావడం తో తండ్రి వంటాకు అర్జున రావు భీమిలి పోలీసులకు పిర్యాదు చేసాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇంజనీరింగ్ చదివిన వంటాకు శివ గత 4 ఏళ్లుగా దొరతోట సమీపంలో ని ప్రైవేట్ స్కూల్ లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ స్కూల్ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 5 న కొమ్మాది లో తన తమ్ముడిని కలిసిన శివ 6 న సొంత ఊరు వెళ్తున్నట్లు చెప్పాడు. ఈ నెల 6 నుండి 8 వరకు పాఠశాల కు సెలవు పెట్టిన శివ తన తల్లిదండ్రులు నివసిస్తున్న విజయనగరం జిల్లా, జగ్గయ్యపేట స్వంత ఊరు వెళ్ళవలసి ఉన్నప్పటికీ అక్కడకు వెళ్ళలేదు. తనదగ్గర కు రాకపోవడం, అటు పాఠశాల లో లేకపోవడం తో కుమారుడి ఆచూకీ కోసం తండ్రి అర్జున్ రావు గాలించాడు. ఫలితం లేకపోవడం తో 16 వ తేదీ గురువారం భీమిలి పోలీసులకు పిర్యాదు చేసాడు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థి అదృశ్యం



**మధురవాడ/భీమునిపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** మధురవాడ, ఆర్టీసీ డిపో దరి, మొగధరమ్మ కాలనీకి చెందిన బి.ధనుంజయ (17) అనే విద్యార్థి బుధవారం అదృశ్యమైనట్లు పి.ఎమ్ పాలెం పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం..సన్యాసి నాయుడు కుమారుడైన ధనుంజయ పినగాడిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన ధనుంజయ తిరిగి రాలేదు. కుమారుడి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన తండ్రి సన్యాసి నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని సెమీ-అర్బన్ ప్రాంతాలకూ విస్తరించడం ద్వారా దేశవ్యాప్తంగా 1 లక్ష కోట్ల AUM మైలురాయిని చేరుకున్న పీరమల్ ఫైనాన్స్




విశాఖపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : రిటైల్ రంగంపై ప్రధానంగా దృష్టి సారిస్తూ పనిచేసే ప్రముఖ NBFC గా పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ తన వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. కంపెనీ మొత్తం అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (AUM) విలువ 1 లక్ష కోట్ల మైలురాయిని అధిగమించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశంలోని ప్రాంతీయ, సెమీ-అర్బన్ మార్కెట్లలో కంపెనీ బలమైన ఎదుగుదలను ఈ విజయం స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.పీరమల్ ఫైనాన్స్‌కు ఆంధ్రప్రదేశ్ ఒక ప్రధాన మార్కెట్‌గా కొనసాగుతోంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు వంటి ప్రధాన నగరాల్లో ఉన్న 31 బ్రాంచిల మద్దతుతో కంపెనీకి బలమైన లోన్ బుక్ ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న నగరాలు, పట్టణాల్లో ప్రధానంగా హోమ్ లోన్, బిజినెస్ లోన్‌లకు డిమాండ్ బాగా పెరుగుతోంది. గత నాలుగు సంవత్సరాల్లో, కంపెనీ తన పంపిణీ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించింది. ఇది F21లో గల 20 బ్రాంచిల నుంచి ఇప్పుడు 26 రాష్ట్రాల్లోని 460 నగరాల్లో గల 650కి పైగా బ్రాంచిలకు విస్తరించింది. ఈ విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాలతో పాటు టయర్-2, టయర్-3 మార్కెట్లలోకీ కంపెనీ విస్తరించింది. ప్రాంతీయ వృద్ధి మార్కెట్లపై ప్రధానంగా దృష్టి సారిస్తూనే, రాబోయే సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 1,000 ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని కంపెనీ నిర్దేశించుకుంది. పీరమల్ ఫైనాన్స్ తన రిటైల్ రుణ వ్యాపారంలో స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తూ, ఫీ28 నాటికి 1.5 లక్షల కోట్ల ~ాఖవీను చేరుకునే లక్ష్యం దిశగా ముందుకు సాగుతోంది. తన ఫీ27 వ్యూహంలో భాగంగా గ్రామీణ రుణాలు, గోల్డ్ లోన్‌ల రంగంలో మరింత విస్తరించడం కోసం కంపెనీ ప్రణాళిక రూపొందిస్తోంది. దీని ద్వారా బలహీనంగా ఉన్న మార్కెట్లలోనూ తన ఉనికిని మరింత బలపరిచే దిశగా కంపెనీ పురోగమిస్తోంది. గత నాలుగు సంవత్సరాల్లో సంస్థ రిటైల్ రుణ వ్యాపారం దాదాపు 4 రెట్లు పెరిగింది. దీంతో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న చీదీఖీలలో ఒకటిగా కంపెనీ నిలిచింది. హోమ్ లోన్‌లు, లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీలు (ఆస్తి తనఖా రుణాలు), చిన్న బిజినెస్ లోన్‌లు, డిజిటల్ పర్సనల్ లోన్‌లు, యూజ్డ్-కార్ల కోసం లోన్‌లు వంటి సేవలతో, ఫీ20లో కేవలం రెండు ప్రోడక్టులతో ప్రారంభమైన పోర్ట్‌ఫోలియో ఇప్పుడు దాదాపు 20 ప్రోడక్టులకు విస్తరించింది. మిస్టర్ జైరామ్ శ్రీధరన్, ఎండీ ఉ సీఈఓ, పీరమల్ ఫైనాన్స్ ఇలా పేర్కొన్నారు… ?1 లక్ష కోట్ల ~ాఖవీ మైలురాయిని అధిగమించడం… ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని మా వినియోగదారులు మా పట్ల ఉంచిన నమ్మకానికి నిదర్శనం. మెట్రో నగరాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ రుణాలకు గల మంచి డిమాండ్ కారణంగా ఆంధ్రప్రదేశ్ మాకు ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా మారింది. మా ఉనికిని మరింత విస్తరించడంలో భాగంగా మేము సాంకేతికత, డేటా ఆధారిత మదింపు విధానాల ద్వారా దేశవ్యాప్తంగా బాధ్యతాయుత రుణ సేవలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నాము.”

# కార్యకర్త కుటుంబానికి అండగా టీడీపీ భీమా

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు**



నిమ్మాడ, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : కోటబొమ్మాళి మండలం కన్నెవలస గ్రామానికి చెందిన రావాడ జగన్నాధరావు తెలుగుదేశం పార్టీలో కేవలం రూ.100తో సభ్యత్వం తీసుకుని, ప్రమాదవశాత్తు మృతి చెందడం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఆ బాధలో ఉన్న కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. పార్టీ సభ్యత్వం ద్వారా లభించిన భీమా పథకం కింద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని, తక్షణమే భీమా క్లెయిమ్ మంజూరయ్యేలా చర్యలు చేపట్టి, కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. నిమ్మాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా రూ.5 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రియమైన కుటుంబ సభ్యుడిని కోల్పోయిన ఆ కుటుంబానికి ఇది ఒక చిన్న ఆర్థిక ఊరటగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “కార్యకర్తలు, సభ్యుల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడమే టీడీపీ భీమా పథకం లక్ష్యం” అని పేర్కొన్నారు. చిన్న సభ్యత్వంతోనూ పెద్ద స్థాయి భద్రత కల్పించడం ఈ పథకం ప్రత్యేకత అని తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొనగా, పార్టీ అండతో తమకు ధైర్యం లభించిందని కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. కష్ట సమయంలో ప్రభుత్వం, పార్టీ కలిసి అండగా నిలవడం తమకు పెద్ద భరోసా ఇచ్చిందని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



భీమునిపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయాన్ని అందించారు. ఆనందపురం ఎల్.వి. పాలేనికి చెందిన దన్నాన శ్రీనుకు రూ. 3 లక్షలు, పద్మనాభం మండలం గంధవరం గ్రామానికి చెందిన పిల్లా వెంకట రమణకు రూ. 1 లక్ష, కొమ్మాదికి చెందిన బండారు సుబ్బలక్ష్మికి రూ. 70 వేలు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా ఆదుకోవడం లో కూటమి ప్రభుత్వం ముందుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, లొడగల అప్పారావు, కాళ్ల సత్యనారాయణ, లొడగల వెంకట్రావు, లొడగల వెంకటరమణ, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ద్వారా భూ సరిహద్దులు గుర్తింపు

**- చీడికాడ తహసిల్దార్ కిషోర్ లింకన్**



అనకాపల్లి /చీడికాడ , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : రీ సర్వే నిర్వహించి భూ సరిహద్దులు గుర్తించడం జరుగుతుందని చీడికాడ తహసిల్దార్ కిషోర్ లింకన్ తెలిపారు. చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ కేంద్రంలో గురువారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వే నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని, అదేవిధంగా సర్వే సిబ్బందికి ఇటువంటి ఇబ్బందులు కలగజేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వో, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన గంటా



భీమునిపట్నం,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) : భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. 3 వ వార్డు కృష్ణా కాలనీలో బోర్ వెల్ కావాలని, ఎస్సీ కాలనీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. పోస్టాఫీసు సచివాలయంలోకి మార్చాలని.. గొల్లల పాలెం, కుమ్మరిపా లెంలలో రోడ్లు, డ్రెయిన్లు కావాలని విజ్ఞప్తి చేశారు. చిప్పాడలో తమకు చెందిన ఎకరం భూమిని 22 -ఎ లో పెట్టారని.. ఆ స్థలంలో దివీస్ యాజమాన్యం హైస్కూల్ నిర్మించిందని బధిరులైన సరగడ అచ్చియమ్మ, రమణమ్మ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సొంతిల్లు లేనందున తమకు సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలం కేటాయించాలని విన్నవించారు. భీమిలి ఫుట్‌బాల్ స్టేడియంలో యూజర్ ఛార్జీలు వసూలు నిలిపివేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో వి.రామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చటారి సాయి బాబా




**డుంబ్రిగుడ,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి చటారి సాయి బాబా కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మలకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఘన స్వాగతం పలుకుతున్నమని చెప్పారు. అల్లూరి జిల్లాలో ముఖ్యంగా విద్య, వైద్యం పూర్తిస్థాయిలో గిరిజనులకు అందేలా చూడాలని కోరారు. అలాగే అల్లూరి జిల్లా ప్రధాన కేంద్రం హాస్పిటల్ లో అంబులెన్స్ కొరతతో మూడు రోజుల క్రితం గిరిజన బాలుడు మరణించడం చాలా దురదృష్టకరమని, అంబులెన్స్ కొరత లేకుండా చూడాలని, పాడేరు ప్రధాన రోడ్డు విస్తరణ చేయకపోవడం వలన 108 అంబులెన్స్ వెళ్లడానికి కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతుందన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయాలని, 1/70 చట్టం ఉల్లంఘించి అక్రమ కట్టడాలు అనేకంగా నిర్మాణాలను జరుపుతున్న మండల స్థాయి అధికారులు రెవెన్యూ సిబ్బంది ప్రోత్సాహ చొరవతో గిరిజన హక్కులు చట్టాలకు భంగం కలుగుతుందన్నారు. పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో ప్రతి శుక్రవారం స్పందన మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్న గిరిజనుల సమస్యలు ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదన్నారు. పిజిఆర్ఎస్ సమస్యలు కూడా పెండింగ్లో ఉందని ఈ సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి చిన్నస్వామి, చిట్టంనాయక్ బల్ బ్రదర్, తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్

## జెడ్పినిధులు 8 లక్షలతో సంగడ వద్ద బస్ షెల్టర్ నిర్మాణం



**ముంచంగిపుట్టు , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం ఆంధ్రా ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గల వనుగుమ్మ పంచాయితీకి చెందిన సంగడ గ్రామము వద్ద జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ అరబీరు సుభద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికుల కోరిక మేరకు జిల్లా పరిషత్ నిధులు 8 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రధాన రహదారిగా ఉన్నా ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన డుడుమ డామ్ సమీపంలో ఎటువంటి షెల్టర్ లేకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు పవర్ ప్రాజెక్ట్ ఉద్యోగులు బస్సు షెల్టర్ నిర్మాణానికి తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ నేపథ్యంలోనే సంగడ గ్రామ సమీపాన బస్ షెల్టర్ నిర్మించి ప్రారంభించమన్నారు. జగన్ ప్రభుత్వ హయంలో గిరిజన ప్రాంతంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. సరిహద్దు ప్రాంత ప్రజలు షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదనంతరం వైస్ ఎంపీపీ భాగ్యవతి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాలైన ఈ సరిహద్దు ప్రాంతంలో బస్ షెల్టర్ లేదని, ఈ నేపథ్యంలోనే డు డు మాడ్యాం సమీపాన బస్ షెల్టర్ నిర్మాణం కొరకు జడ్పీ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించి బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టారని అన్నారు. పలువురు మాట్లాడుతూ చైర్పర్సన్ సేవలను కొనియాడారు. బస్సు షెల్టర్ నిర్మాణానికి కృషి చేసిన జడ్పీ చైర్ పర్సన్ కు ఆ ప్రాంత వాసుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముందు జడ్పీ చైర్ పర్సన్ దంపతులకు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు మూర్తి పద్మారావుజగబంధు దేవా నీలకంఠంనరసింగరావు అర్జున్ పిత్ బాష్ సాధురం సంగడ సరిహద్దు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగణనకు సహకరించాలి : ఎమ్మెల్యే గంటా




**భీమునిపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** జనగణన కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు పూర్తి సమాచారం అందజేసి సహకరించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రజల గురించి సంపూర్ణ సమాచారముంటేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేయడం సులభతరమవుతుందని చెప్పారు. స్వీయ గణనలో మొబైల్ ద్వారా 33 ప్రశ్నలకు సమాధానమిచ్చాక కేటాయించే 11 నెంబర్ల ఐడీని మే 1 వ తేదీ నుంచి జనగణన కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు తెలియజేస్తే... యాప్ లో సరి చూస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు తగిన సమాచారమిచ్చి సహకారం అందించాలని.. వివరాలిస్తే పథకాలు ఆగిపోతాయన్న ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. రాష్ట్రంలో 1.10 లక్షల మంది ఎన్యూమరేటర్లు పాల్గొంటున్న జనగణన విజయవంతానికి.. ప్రజాప్రతినిధులతో పాటు ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం శక్తి సంఘాలు దన్నుగా నిలవాలని కోరారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రపంచంలో అతి పెద్ద గణాంక కార్యక్రమంగా అభివర్ణించారు. అంతకుముందు రూ. 37.55 లక్షలతో భీమిలి జోన్ లోని 4 వార్డుల్లో ప్రతిపాదించిన డ్రెయిన్ల పూడికతీత పనులకు, రూ. 8.5 లక్షలతో ఏర్పాటు చేయనున్న చలివేంద్రాలకు గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. జోనల్ కమిషనర్ ఎం..విజయ్ కుమార్, భీమిలి ఎమ్మార్వో పి. రామారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, తమ్మిన సూరిబాబు, గొలగాని నరేంద్ర, సరగడ అప్పారావు, కనకల అప్పలనాయుడు, కొప్పుల రమేష్, దండి వెంకటేష్ భువనేశ్వరి, కొప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన సర్వే ప్రారంభించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు

### జనగణన సర్వే ప్రారంభించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు





**అనకాపల్లి/చీడికాడ , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జనగణన కోసం మూడు రోజుల శిక్షణ ఇస్తున్నామని ఎమ్మార్వో ఎం. కిషోర్ లింకన్ తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జనగణను ప్రారంభించారు వచ్చే నెల ఒకటి నుండి 31 వరకు జరిగే జనగనను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు.,హౌస్ లిస్ట్ పేజ్ 1లో భాగంగా హౌస్ లిస్ట్ అండ్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్లో ఈరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెన్సెస్ 2027 లో భాగంగా ముందుగానే ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు సెల్ఫ్ అంటే ఎవరికి వాళ్ళు వారి సొంత మొబైల్ లో వాళ్ళు డీటెయలే ఫుల్ చేసుకోవడానికి వెబ్పోర్టల్ అనేది ప్రారంభించారు. దాన్లో భాగంగా ప్రతి ఇండియన్ సిటిజెన్ కూడా అందులో ఎవరికి వాళ్లకు వల్ల లాగిన్ అయ్యి వాళ్ళ డీటెయిల్స్ ని ఫీల్ చేసుకో వచ్చును .మనం సేవ్ చేసుకున్న డేటా ను మే ఫస్ట్ నుంచి ఎవరైతే హౌస్ లీస్టింగ్ కలెక్ట్ చేయడానికి ఎన్నిమినేటర్స్ వస్తారో వాళ్ళకి ఆ డేటా ఇచ్చినట్లయితే మీ డేటాను వెరిఫై చేసి వాళ్ళు కన్ఫర్మ్ చేయవలసి ఉంటుంది .ఎక్కువ శాతం మంది ఈ కార్యక్రమంలో పాల్గొని,ప్రతి ఒక్కరు కూడా డిజిటల్ గా ముందుకు వెళ్తున్నారు కాబట్టి తప్పనిసరిగా ప్రతి ఒక్కరు కూడా సెల్ఫ్ పట్ల ఒకసారి అవేర్నెస్ తీసుకురావాల్సిందిగా కోరుకుంటన్నారు. జనగన శిక్షకులు ప్రసాద్ శ్రీనివాస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమిలో కుంపటి..ప్రోటోకాల్ ఉల్లంఘనలు

- జనసేన పై చిన్న చూపు చూస్తున్న ఎమ్మెల్యే, అధికారులు ...
- ఆందోళనలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి ... - జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**చోడవరం , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 16 , నియోజకవర్గ కేంద్రమైన చోడవరంలో అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో అధికారులు, ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించడం లేదని చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి ఆరోపించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ ప్రారంభానికి కనీస మర్యాద లేకుండా జనసేన పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆరోపించారు అన్న క్యాంటీన్ ప్రారంభానికి అలాగే రెండు రోజుల క్రితం చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి లో ఎమ్మెల్యే జరిపిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు కనీస ప్రోటోకాల్ పాటించలేదని, తమకు ఆహ్వానాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు చోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎదుగుదలను ఓర్వలేని టిడిపి ఎమ్మెల్యే నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘనతో పాటు జనసేన ను చిన్న చూపు చూస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి రామ అప్పారావు ఆరోపించారు.

## ఉపాధ్యాయుని ఉదారత పాఠశాల నిర్మాణానికి విరాళం



**ముంచంగి , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఎన్నో ఏళ్ల నుండి ఏనుగురాయి పంచాయతీ బొండపుట్టు ఎంపీపీ స్కూల్ లో పాఠశాల భవనం లేక విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందిగా ఉండేది వేసవికాలం లో చెట్టుకింద, వర్షకాలంలో చిన్న పాక లో తరగతులు ఉపాధ్యాయులు నిర్వహించేవారు.. రానున్న విద్యాసంవత్సరం లో విద్యార్థులకి చదువు ఆటంకం కలగరాదని ప్రధానోపాధ్యాయులు గల్లెల. కామేశ్వరరావు చిన్న భవనం నిర్మాణానికి విరాళంగా తన వంతు 50000/-ఇచ్చి ఉదారతాను చాటుకొన్నారు వారికీ గ్రామస్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు బొండపుట్టు గ్రామంలో విద్యాభివృద్ధి కోసం, చిన్నారుల భవిష్యత్తు కోసం మీరు అందించిన ?50,000 విలువైన సహాయం నిజంగా ప్రశంసనీయమైనది. సమాజ అభివృద్ధి పట్ల మీకు ఉన్న నిబద్ధత, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందనీ. ఈ గొప్ప సహకారం వల్ల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వచ్చి, వారి విద్యాభ్యాసం మరింత అభివృద్ధి చెందుతుంది. మీ సేవా స్ఫూర్తి ఇలాగే కొనసాగాలని, ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలకు మీరు ముందుండాలని విద్యా కమిటీ చైర్మన్ గద్దల ప్రసాద్. గ్రామస్థులు తెలిపారు.

## పురాతన బడిని కాపాడుకుందాం...

**- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ : విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్**



**పాడేరు, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** పాడేరు పురాతన బడిని కాపాడుకుందామని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ మరియు తల్లితండ్రులు సంబంధిత అధికారులకు డిమాండ్ చేశారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ... పాడేరు నడి బొడ్డున ప్రభుత్వ పాఠశాల 1905 లో పాఠశాల స్థాపించారనీ ,అక్కడ చదువుకున్న వాళ్ళందరూ ఐఏఎస్, ఐపీఎస్ టీచర్లు ఇలా అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని, అనేక మంది జీవితాలు వెలుగు నింపిన అదే పాఠశాలలోప్రస్తుతం 360 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యాభ్యసిస్తున్నారనీ, అందులో బాలికలు 200 మంది బాలురు 160 మంది ఉన్నారనీ , పాడేరు ప్రభుత్వ పాఠశాల స్థలంలో ఆరు తరగతి గదుల సంబంధించి భవనం, విశాలమైన గ్రౌండ్ మరియు 24 టాయిలెట్స్ రూమ్స్, ఐదు మరుగుదొడ్లు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించినవి ఉండేదనీ , దాన్ని ప్రస్తుతం కూల్చివేసి, బీసీ హాస్టల్ అని కొత్త భవనం నిర్మాణం చేశారనీ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు క్లాస్ రూమ్ లో సరిపోకపోవడంతో బీసీ హాస్టల్ భవనంలో ప్రస్తుతం తరగతి గదులు నిర్వహిస్తున్నారనీ, ఇప్పుడు ట్రైపు 4 కేజీబీవీ హాస్టల్ వారికి కేటాయిస్తున్నామని మీరు ఇప్పుడు ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తీసుకువచ్చి నోటీసులు అంటించారని, ట్రైపు 4 కేజీబీవీ హాస్టల్ కేటాయించడం హాస్టల్ కి కేటాయించడం మేం వ్యతిరేకం కాదనీ, కానీ 360 మంది విద్యార్థులకు తరగతి గదులు, టాయిలెట్స్ లేదనీ, గతంలో నాడు నేడు సంబంధించిన గ్రాంట్స్ కూడా పాఠశాలకు రాలేదనీ , దానివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, అలాంటప్పుడు ప్రస్తుతం చదువు కొనసాగుతున్న భవనంలో రూములు ఖాళీ చేయమని ఒత్తిడి తేవడం గిరిజన విద్యార్థులు విద్యకు దూరశీ చేయడమే అవుతుందనీ, అదేవిధంగా జూనియర్ కాలే జ్ బాయ్స్ హాస్టల్ విద్యార్థుల భవనం, మరియు కాలేజ్ భవనాలు పది అడుగుల పక్కనే ఉన్నప్పటికీ ట్రైపు 4 హాస్టల్ అక్కడ ఎలా పెడతారని , అధికారులకు నిలదీశారు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో తరగతి గదులు, కిచెన్, టాయిలెట్స్ కొత్తగా నిర్మాణం చేసి ఇచ్చిన తర్వాతనే బీసీ హాస్టల్ భవనం కాళీ చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా పాడేరు ప్రభుత్వ పాఠశాలలో పూర్వం చదివిన మేధావులు పెద్దలు, పూర్వ పాఠశాల కాపాడేందుకు ముందు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, సింహాద్రి, పేరెంట్స్ కమిటీ నాయకులు వి కోటేశ్వరరావు, విద్యార్థిని తల్లిదండ్రులు పాంగి స్వాతి, ఎం మాధవి, లకే సుబ్బలక్ష్మి, షేక్ హుస్సేన్, పి గంగాభవాని ఎల్ రత్నకుమారి, మాతే చిలకమ్మా చీకటి సన్యాసమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసి గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతాలు





**పోలవరం జిల్లా, (చింతూరు , కూనవరం), ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసి గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మొత్తం 138 మంది గర్భిణీ స్త్రీలకు చీరలు, గాజులు, స్వీట్లు, పండ్లు, పువ్వులు మరియు తాంబూలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు కలిపి సుమారు 300 మంది సిబ్బంది పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషకాహారం మరియు సామాజిక అవగాహనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యుడు ఉండవల్లి గాంధీ బాబు మాట్లాడుతూ, బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పూజ్య స్వామీజీ శ్రీ అరుణానంద స్వామీజీ గర్భిణీ స్త్రీల ప్రాముఖ్యత, స్త్రీమూర్తుల గొప్పతనం గురించి ఆధ్యాత్మిక ఉపదేశాలు అందించారు. కుటుంబంలో మహిళ పాత్ర అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు, పీహెచ్సీ డాక్టర్ శ్రీనివాసరావు, కోతులగుట్ట సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్, అంగన్వాడీ సూపర్వైజర్లు నయోమి, పద్మావతి, వనజాక్షి, ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ రంపచోడవరం జిల్లా ప్రతినిధి మొరక సంతోషకుమారి, బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు సోయం సుధారాణి, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ డివిజన్ సభ్యుడు గేద శ్రీనివాసరావు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల్లో ఆనందం వ్యక్తమవ్వగా, స్థానిక ప్రజలు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు.

# గృహ సందర్శన ద్వారా పిల్లలకు అదనపు పౌష్టికాహారం



**అనంతగిరి, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ):** మండలంలోని రొంపల్లి అంగన్వాడి కేంద్రం చిలకలగెడ్డ సెక్టర్ సూపర్వైజర్ జి కృష్ణవేణి, ఆధ్వర్యంలో పోషణ పక్వాడ- 2026 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అవగాహన కార్యక్రమం లో భాగంగా వారు రెండవ థీమ్ 0 -3 సంవత్సరంల పిల్లల మెదడు అభివృద్ధికి ప్రారంభ దశ ప్రేరణ మీద తల్లిలకు అంగన్వాడీ వర్కర్లకు అవగాహన కల్పించారు. 0-3 పిల్లల మెదడు మనం చేసే ప్రేరణ బట్టి తల్లి గర్భిణీగా ఉన్నప్పటి నుండిపౌష్టికాహారం తీసుకోవడం సెల్ ఫోన్లు వినియోగించకుండా ఉండటం వలన జంక్ ఫుడ్ తీసుకోకుండా ఉండటం వల్ల పుట్టిన పిల్లలలో ప్రేరణ జరగడం వల్ల మెదడు అభివృద్ధి అనేది 85 శాతం అభివృద్ధి అనేది జరుగుతుందని తెలియజేశారు. అంగన్వాడి సెంటర్ నుంచి వస్తున్న ఆహారాన్ని ఎలా వినియోగించుకోవాలో తల్లులకి తెలియజేసారు. అలాగే గృహ సందర్శన ద్వారా పిల్లలకు అదనపు ఆహారాన్ని అందించడం పిల్లల్లో ప్రేరణ కలిగించడం పుట్టిన నుండి రెండు సంవత్సరాల వరకు ప్రతి మెయిల్ స్టోన్ నెలల బట్టి జరుగుతున్నాయా లేవని గమనించడం ద్వారా పిల్లల్లో అభివృద్ధి అనేది జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడి వర్కర్ గృహ సందర్శన కచ్చితంగా చేసి తల్లిలకు తగిన అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది, మహిళా పోలీస్ అంగన్వాడి వర్కర్స్ లబ్ధిదారులు హాజరయ్యారు. అనంతగిరి మండలం పైనంపాడు పంచాయతీలో సూపర్వైజర్ షేక్ షకీల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీటీసీ వంతల తమన్న హాజరయ్యారు.

ఏప్రిల్ 9 నుంచి 23వ తారీకు వరకు ప్రతి గ్రామంలో పోషన్ పక్వాడ కార్యక్రమాలు జరుగుతుందని అలాగే ఈ సంవత్సరము 5 అంశాల పైన అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తల్లి మరియు శిశుపోషణ అలాగే మూడు సంవత్సరాలు లోపు పిల్లల మెదడు అభివృద్ధికి సంబంధించిన ప్రేరణ కలిగించడం ఆధారత విద్యా అంగన్వాడీ కేంద్రంలో అందించడము పిల్లలకు జంక్ ఫుడ్ నుంచి దూరంగా ఉంచడం క్లీనింగ్ గురించి అంటే మొబైల్ ఫోన్స్ కి టీవీలకి పిల్లల్ని దూరంగా ఉంచాలని మొబైల్స్ టీవీలు ఎక్కువగా చూడడం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించి పిల్లలకు కథలు చెబుతూ ఎక్కువ సమయము పిల్లలతో జరపాలని గ్రామంలో ఉన్న తండ్రులకు అలాగే కుటుంబ సభ్యులకు వివరించడం జరిగింది. అలాగే తండ్రులతో వంటలు పోటీ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ షకీల, డి సరస్వతి అలాగే అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలి


**- రెవెన్యూ శాఖ అధికారులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం..2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు**



**నిమ్మాడ,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ):** రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలని, 2029 నాటికి ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు, కోటబొమ్మాళి మండలం భవానిపురం గ్రామానికి చెందిన పేద లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడంలో గృహ నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంపై తీవ్రంగా స్పందించిన మంత్రి, పేదల సొంతింటి కలను గత పాలకులు ఛిద్రము చేశారని విమర్శించారు. లబ్ధిదారులకు చెల్లించాల్సిన సుమారు రూ.900 కోట్ల బకాయిలను పెండింగ్‌లో ఉంచడం ద్వారా గృహ నిర్మాణ రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. ఆ బకాయిలన్నింటినీ చెల్లించే బాధ్యతను కూటమి ప్రభుత్వం స్వీకరించిందని స్పష్టం చేశారు. అలాగే, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి పేర్కొన్నారు. ఇకపై అలాంటి పరిస్థితులు రాకుండా సమగ్ర ప్రణాళికతో గృహ నిర్మాణ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. "ఇది పేదల ప్రభుత్వం" అని స్పష్టం చేసిన మంత్రి, పేదలకు న్యాయం చేయడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ముఖ్య బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి పారదర్శకంగా, వేగవంతంగా ఇళ్లను అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు. సమావేశంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, నాలుగు మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పాడేరు పట్టణంలో రోడ్డు విస్తరణ లేనట్టేనా....?

**పాడేరు , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ):** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం రోజురోజుకు అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన కీలక ప్రాంతం. ఏజెన్సీ ప్రాంతానికి ప్రధాన కేంద్రంగా ఉన్న పాడేరులో వేలాది మంది ప్రజల రాకపోకలకు, వ్యాపార కార్యకలాపాలకు, ప్రభుత్వ సేవలకు, వైద్య అవసరాలకు ముఖ్యమైన పట్టణంగా నిలిచింది. అయితే ఈ పట్టణానికి అత్యవసరమైన రోడ్డు విస్తరణ మాత్రం ఇంకా కళ గానే మిగిలిపోవడం ప్రజల్లో ఆవేదన కలిగిస్తోంది. ఇప్పటికే పాడేరు పట్టణంలోని ప్రధాన రహదారులు చాలా ఇరుకుగా మారిపోయాయి. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగు తోంది. చిన్న వాహనాలు మొదలుకొని బస్సులు, సరుకు రవాణా వాహనాలు వరకు అన్నీ ఈ మార్గాల ద్వారానే ప్రయాణించాల్సి వస్తోంది. కానీ రోడ్లు మాత్రం పాత పరిస్థితు లకే పరిమితమైపోయాయి. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, ప్రజల ఇబ్బందులు పెరిగిపోతున్నాయి. పట్టణంలో ఒక వాహనం వెళ్తే ఇంకో వాహనం ఎదురెదురుగా రావడానికి కూడా ఇబ్బందిగా ఉండే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్ పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, పాఠశాలల సమీపంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా సకాలంలో వెళ్లలేని దుస్థితి ఏర్పడితే, దానికి బాధ్యత ఎవరిది అనే ప్రశ్న సహజంగానే వస్తోంది. రోడ్డు విస్తరణ అనేది కేవలం అభివృద్ధి పనుల్లో ఒకటి మాత్రమే కాదు; అది ప్రజల భద్రతకు, పట్టణ అభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి బలమైన పునాది. ఒక పట్టణం అభివృద్ధి చెందాలంటే మొదట రహదారులు సక్రమంగా ఉండాలి. రహదారులు విస్తరించితే ట్రాఫిక్ సౌకర్యవంతంగా ఉంటుంది, వ్యాపారం మెరుగుపడుతుంది, ప్రజల ప్రయాణం సులభమవుతుంది, ప్రమాదాలు తగ్గుతాయి. కానీ పాడేరు విషయంలో మాత్రం ఈ అవసరం ఎన్నో సంవత్సరాలుగా గుర్తించినప్పటికీ అమలు






మాత్రం కనిపించడం లేదు. ప్రజల్లో ఒకటే అనుమానం పెరుగుతోంది ... పాడేరు పట్టణం రోడ్డు విస్తరణ లేనట్టేనా...? ప్రతి సారి హామీలు వస్తున్నాయి, ప్రతిపాదనలు వినిపిస్తున్నాయి, అధికారులు పరిశీలనలు చేస్తున్నారని చెబుతున్నారు. కానీ నేలమీద కనిపించే పని మాత్రం ఎక్కడా కనబడటం లేదు. మాటలకే పరిమితమైన ప్రణాళికలు ప్రజలకు ఉపయోగం ఏమిటి...? సమస్యను పరిష్కరించే చర్యలు ఎప్పుడుంటాయి...? పాడేరు వంటి కీలక పట్టణాన్ని నిర్లక్ష్యం చేయడం అనేది అక్కడి ప్రజల అభివృద్ధి ఆశలను నిరాశపరచడమే..? రోడ్డు విస్తరణ లేకపోతే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమవుతాయి. జనాభా పెరుగుతుంది, వాహనాలు పెరుగుతాయి, వ్యాపారాలు పెరుగుతాయి. కానీ రహదారులు అదే స్థాయిలో ఉంటే పట్టణం క్రమంగా ఇబ్బందుల కేంద్రంగా మారిపోతుంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పాడేరు పట్టణ రోడ్డు విస్తరణపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. ఎక్కడ విస్తరణ అవసరమో గుర్తించి, అడ్డంకులను తొలగించి, ప్రజలకు నష్టం లేకుండా, అందరికీ న్యాయం జరిగేలా ప్రణాళిక రూపొందించాలి. అభివృద్ధి పేరుతో ఆలస్యం చేయడం కాకుండా, అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూసేలా చేయాలి. పాడేరు ప్రజలు అడుగుతున్నది అతి పెద్ద కోరిక కాదు. సురక్షితమైన రహదారులు, సులభమైన ప్రయాణం, అభివృద్ధి చెందిన పట్టణం అంతే. కాబట్టి ఇకనైనా బాధ్యతగల వారు మేల్కొని, పాడేరు పట్టణానికి తగిన రోడ్డు విస్తరణ చేపట్టాలి. లేకపోతే పాడేరు పట్టణం రోడ్డు విస్తరణ లేనట్టేనా..? అనే ప్రశ్న మరింత గట్టిగా వినిపిస్తూనే ఉంటుందనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొల్లి రాఘవేంద్ర రావు కి "తెలుగు శక్తి" బి.వి.రామ్ నివాళి



**భీమునిపట్నం,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** బిజెపి సీనియర్ నాయకురాలు కొల్లి రత్న కుమారి భర్త స్వర్గీయ కొల్లి రాఘవేంద్ర రావు దశ దిన కర్మ కార్యక్రమంలో గురువారం మధ్యాహ్నం కాకతీయ ఫంక్షన్ హాల్, మద్దిలపాలెం, విశాఖపట్నంలో తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సమయంలో వారి కుటుంబ సభ్యులకు ముఖ్యంగా కొల్లి రత్నకుమారికి భగవంతుడు ధైర్యం, శక్తి ప్రసాదించాలని ప్రార్థిస్తు, మా తండ్రి గారైన స్వర్గీయ బి.వి.రామారావుతో వారి కుటుంబ సభ్యులతో మంచి అనుబంధంగా ఉండేదని, ఈ సందర్భంగా బి.వి.రామ్ గుర్తు చేసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ను కలుసుకున్నారు.

# సామాజిక అంశాలపై విద్యార్థినులకు అవగాహన



**ముంచంగిపుటు, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్ 1 మరియు 2 విద్యార్థినులకు సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహశీల్దార్ ఎఫ్.ఆర్.ఓ ఎస్.హెచ్.ఓ సంయుక్తంగా పాల్గొని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. జల వనరుల వద్ద భద్రత: సెలవుల్లో లేదా విహారయాత్రల్లో భాగంగా చెరువులు, జలపాతాల వద్దకు వెళ్ళి నప్పుడు ప్రమాదాల బారిన పడకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరిం చారు. విద్యార్థి దశలో సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి, కేవలం విద్యపైనే ఏకాగ్రత వహించాలని సూ చించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప రిణామాలను వివరిస్తూ, వీటిని అరికట్టడంలో విద్యార్థినుల పాత్రను గుర్తుచేశారు. మహిళా భద్రత కోసం ఉన్న చట్టాలు మరియు పోలీస్ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న రక్షణ కవచాల గురించి అవగాహన కల్పించారు.

# కమలబంద ఉపాధి కూలీలకు ఫేషియల్ అటెండెన్స్ కష్టాలు

**- పాత విధానమే కొనసాగించాలి ఉపాధి కూలీలు**



**డుంబ్రిగుడ,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ఫేషియల్ అథెంటిఫికేషన్ విధానం ఇబ్బందులకు గురి చేస్తోంది. డుంబ్రిగుడ మండలంలోని సొవ్వ పంచాయితీ పరిధిలోని కమలబంద గ్రామంలో కూలీలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు ఫోటోలు తీయాల్సి రావడం, పని ప్రదేశంలో నెట్‌వర్క్ సమస్యల వల్ల ఫోటోలు సరిగా అప్లోడ్ కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు పేర్కొన్నారు. ఎండ తీవ్రత మధ్య ఈ ప్రక్రియ మరింత కష్టతరంగా మారిందని తెలిపారు. సాంకేతిక లోపాల కారణంగా పనికి వచ్చినా హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు కోల్పోతున్నామని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానం స్థానంలో పాత హాజరు విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నారు. అధికారులు ఈ సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కూలీలు విజ్ఞప్తి చేశారు.

# ఫలితాల ఒత్తిడికి విద్యార్థి బలి

**- ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య**

**- పుత్ర శోకంలో తల్లిదండ్రులు**



**ఆనందపురం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లాలోని ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మార్కులపై మనస్తాపానికి లోనైన ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మహత్య చేసు కోవడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన లోకినిండి తారక రామారావు (18), పెద్దిపాలెంలోని శ్రీ భవిష్య జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 15న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అతనికి 441 మార్కులు వచ్చాయి. తాను ఆశించిన మార్కులు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురైనట్లు సమాచారం. అదేవిధంగా, తోటి విద్యార్థికి 453 మార్కులు రావడం, కుటుంబ సభ్యుల మాటలు అతనిని మరింత మనస్తాపానికి గురి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున కాలేజీ తరగతి గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న వెంటనే ఆనందపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం భీమిలి మార్చురీకి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తును హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు అప్పగించినట్లు సీఐ సి.హెచ్. వాసునాయుడు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# స్వీయ గణనను నమోదు చేసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**నిమ్మాడ,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** జనగణన-2027లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వీయ గణన' (సెల్ఫ్ -ఈ నుంరేషన్ ) ప్రక్రియను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. గురువారం శ్రీకాకుళం జిల్లాలోని తన నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పోర్టల్ ద్వారా ఆయన తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచే జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ఇంటి నుండే సులభంగా వివరాలు నమోదు చేసుకునే ఈ వెసులుబాటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 16 నుండి 30 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రచార ప్రణాళికలో భాగంగా తొలిరోజైన నేడు మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి, స్వీయ గణనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా సెన్సస్ అధికారులు వెల్లడించారు.

# దారేలలో గ్రామసభ



**ముంచంగి పుట్టు , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** దారెల పంచాయతీలో గురువారం స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలు గ్రామలో మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కృషి కి కూటమి ప్రభుత్వం స్పందిస్తూ మారుమూల గ్రామాలలో రోడ్లు,తాగునీరు , సీసీ రోడ్లు ప్రజలకు సంక్షేమం అభివృద్ధి బాటలో కొనసాగుతోందన్నారు. ప్రజల సమస్యలను స్పందన కార్యక్రమాల్లో తెలిపిన వెంటనే కూటమి ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేస్తూ, అభివృద్ధి , సంక్షేమం టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాంగి మల్లికార్జున రావు,మాజీ ఎంపీటీసీ పాంగి శాస్త్రిబాబు,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మూర్తి, పంచాయతీ సెక్రటరీ,శోభకోట తాజా మాజీ సర్పంచ్ పలాసి శశి , భూషణం నాయుడు, ముంచంగిపుట్టు పి ఏ సి ఎస్ చైర్మన్ సామల బాబూజీ, పెదబయలు పి ఏ సి ఎస్ చైర్మన్ నరంజి ప్రసాద్,టీడీపీ నాయకులు రాము, కర్జా అచ్చిబాబు,చవిటియ గోపాలం పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు అందుబాటులో ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సేవలు : ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ హెడ్ శ్రీనుబాబు



**డుంబ్రిగుడ,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** గిరిజన ప్రాంతంలో అన్ని గిరిజన గ్రామాలకు ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ హెడ్ దనిమిరెడ్డి శ్రీనుబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సేవ కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ హెడ్ దనిమిరెడ్డి శ్రీనుబాబు మాట్లాడుతూ ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సేవ కేంద్రాల ద్వారా అన్ని రకాల సర్వీసులు అందించనున్నామని తెలిపారు. సురక్ష అకౌంట్, ఐ డి సి ఇష్యూ, కరెంట్ అకౌంట్, ఇన్స్యూరెన్స్, మైనర్ ఎకౌంట్ ఐదు నిమిషాలలో ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా డోర్ స్టెప్ సర్వీసులు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు ఎటువంటి బ్యాంక్ సేవలు కావాలన్న సర్వీస్ మేనేజర్ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ కరస్పాండెంట్ అందుబాటులో ఉంటారని చెప్పారు. అనంతరం జోనల్ మేనేజర్ రాసేలా ప్రసాద్, మండల బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బి గోకుల్ దాస్, జి ప్రవీణ్ కుమార్, బిజినెస్ కరెస్పాండెంట్ ఎస్ దేవదాస్ అన్ని రకాల సేవలు గిరిజనులకు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే "ప్రజా దర్బార్": ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**పాతపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈరోజు "ప్రజాదర్బార్" నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ దర్బార్ కు సంబందించి 42 రెవెన్యూ,సీఎం ఆర్ఎఫ్,పెన్షన్,త్రాగునీరు,రహదారులు తదితర సమస్యలపై ప్రజలు నుంచి నేరుగా వినతులు స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇక మీదట తరచూ "ప్రజా దర్బార్" లను నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు..

## విద్యార్థులు జలపాతాలు, ప్రమాద ప్రాంతాల వైపు వెళ్లొద్దు



- తహసిల్దార్, ప్రత్యేక అధికారి త్రివేణి

**డుంబ్రిగుడ, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** ఇంటికి వచ్చిన విద్యార్థులు జల పాతాలు, ప్రమాదపు ప్రాంతాల వైపు వెళ్లొద్దని తహసిల్దార్, ప్రత్యేకాధికారి త్రివేణి సూచించారు. ప్రత్యేక అధికారిగా మండలంలోని కొర్రాయి, అరకు, పోతంగి గ్రామాలలో గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామసభల తీర్మానం ప్రకారం తాగు నీరు, పారిశుధ్యం, ఇతర మరమ్మతుల పనులు చేపట్టేందుకు హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ హెచ్ఒ, ఎంపిడిఒలతో కలిసి జలపాతాలు, అధిక ప్రమాదం కలిగిన ప్రాంతాలను సందర్శించి ఆయా గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో తమ పిల్లలు జలపాతాల వైపు పంపవద్దని, ఇంట్లోనే ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు నూకాలమ్మ తల్లి నెల పండుగ..చదును పట్టువద్ద భారీ అన్న సమారాధన

**భీమునిపట్నం,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** భీమిలి గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారు నెల పండుగ మహోత్సవం శుక్రవారం స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. నెల పండుగ కార్యక్రమాల గోడపత్రిక ను ఉత్సవ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఉదయం 8 గం. లకు ఆలయ పూజారులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు - కుంకుమలు, 11-45 ని.లకు అమ్మవారికి నైవేద్యం సమర్పణ, మధ్యాహ్నం



12.05 ని. లకు చదునుపట్టు ప్రాంగణంలో భారీ అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4 గం. లకు నూకాలమ్మ తల్లి ఆలయం నుండి పులివేషాలు, కోలాటం, బళ్ళవేషాలు, కాళీమాత నృత్యం, తీన్మార్ వంటి నేలవేషాలతో మెయిన్ రోడ్డు, గంటస్తంభం, చిన్న బజార్, బస్టాండ్ మీదుగా భారీ ఊరేగింపు, 6-30 ని. లకు గంటస్తంభం స్టేజ్ పై డాన్స్ మస్తీ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమాలను పట్టణ పురప్రజలు అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని స్టీరింగ్ కమిటీ సభ్యులు మరోజు గొల్లబాబు, శిల్లా కరుణాకర్ రెడ్డి, గంటా నూకరాజు, ఉసిరికల తాతాజీ, గాదు యస్వంత్ లు కోరారు.

## జాబ్ మేళాలో 244 మందికి ఉద్యోగ వకాశాలు



**తగరపువలస,, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :**అవంతి కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 15 బహుళజాతి సంస్థలు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనలో పాల్గొనగా ఈ జాబ్ మేళాకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నిరుద్యోగ విద్యార్థులు సుమారు 802 మంది అభ్యర్థులు హాజరైనారు. తుది నియమకాలలో 244 మంది అభ్యర్థులను ఎంపిక చేసి నియామక పత్రాలను అందచేసారు. ఎంపికైన విద్యార్థుల ను అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందించారు. అవంతి కళాశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాము కల్పించాలానే ధ్యేయముతో కట్టుబడి ఉన్నానని అలాగే వాళ్ళ తల్లిదండ్రులకు చదువుకున్న విద్యా సంస్థకి మంచి పేరు ప్రఖ్యాతలు, గౌరవము తీసుకురావాలని ఈ సందర్భంగా అవంతి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు.

## మధురవాడలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మధురవాడ/భీమునిపట్నం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ) :** మధురవాడ మారికవలస గాయత్రి హాస్పిటల్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి (సుమారు 30 ఏళ్లు) మృతి చెందాడు. స్థానికులు, ఆస్పత్రి సిబ్బంది అందించిన సమాచారం ప్రకారం..సదరు వ్యక్తి బుధవారం ఉదయం నుంచి ఆ ప్రాంతంలోనే తిరుగుతూ కనిపించాడు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో అతను విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పీఎంపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి గుర్తింపు కోసం దర్యాప్తు జరుపుతున్నారు.

# మాసంతపు నేర సమీక్ష సమావేశం




**పార్వతీపురం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ )** : పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ అధికారులతో మాసాంతపు నేర సమీక్షా సమావేశం ను నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, గురువారం నిర్వహించారు .జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్.వి.మాధవ్ రెడ్డి, నెలవారీ నేర సమీక్షా సమావేశము నిర్వహించి జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో & రేప్ కేసులు, డెకాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్ పి సి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, పెండింగ్ ఎన్ బి డబ్ల్యు , ఎన్ డి పి ఎస్ కేసుల గురించి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వార అధికారులకు సమాచారాన్ని అడిగి, పెండింగ్ కి గల కారణాలు తెలుసుకొని, తగిన మెలకువలను, సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులను స్టేషన్ల వారీగా సమీక్షించారు.



# స్వీయ గణనను నమోదు ప్రారంభించిన మంత్రి కింజరాపు

**నిమ్మాడ, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ )** : జనగణన-2027లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వీయ గణన' ప్రక్రియను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. గురువారం శ్రీకాకుళం జిల్లాలోని తన నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పోర్టల్ ద్వారా ఆయన తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచే జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ఇంటి నుండే సులభంగా వివరాలు నమోదు చేసుకునే ఈ వెసులుబాటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 16 నుండి 30 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రచార ప్రణాళికలో భాగంగా తొలిరోజైన నేడు మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి, స్వీయ గణనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా సెన్సస్ అధికారులు వెల్లడించారు.

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి "షూ డియోడరైజర్ లు

- విజయనగరం ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ )** : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్గంధ "షూ డియోడరైజర్"లి లను అందజేసారు. రోడ్లపై ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ ఎక్కువ సమయం ఎండలో గడిపే ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రూ.400/- (ఒక్కొక్కటి) విలువగల షూ డియోడరైజర్‌లు వంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - రోజంతా బూట్లు ధరించి విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బందికి పాదాల పరిశుభ్రత దుర్వాసన నివారణ ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. కావున ఈ డియోడరైజర్‌ల వినియోగం ద్వారా పాదల ఆరోగ్యం మెరుగుపడటం, దుర్వాసనను అరికట్టడంతో పాటు రోజువారీ విధుల్లో మరింత సౌకర్యంగా ఉండగలరని తెలిపారు. ఈ షూ డియోడరైజర్ లను పరీక్షించగా, బూట్లలో ఏర్పడిన బాక్టీరియా దుర్వాసన పోయి జీరో లెవెలుకు వచ్చిందని తెలిపారు. ఇది ఒక ఆయుర్వేదంలాగ పనిచేస్తుందని, దీనిని వాడడం వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, పాదాలను సురక్షితంగా ఉంచుతుందని, కావున ప్రతిరోజూ వినియోగించి బూట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. సిబ్బంది సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. అనంతరం వీటిని స్పాన్సర్ చేసిన "ప్యూర్ బీస్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్" మేనేజర్ రఘు, చెరుకూరి శ్రీధర్ పురు షోత్తం ను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సూరినాయుడు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎస్ఐ భాస్కరరావు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- ఆయుధ చట్టం ప్రకారం 7 సం.లు కఠిన కారాగార శిక్ష : శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ )** : భార్యను నాటు తుపాకితో కాల్చి హత్య చేసిన కేసులో నిందితుడికి 6వ అదనపు జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు విధించినట్లు గురువారం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి , ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాల్లోకి వెళ్తే, ముద్దాయి సవర జగ్గారావు (45) తన భార్య సవర పద్మ (33) ప్రవర్తనపై అనుమానంతో,2021 అక్టోబర్ 16 సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో గొడవకు దిగాడు.ముందుగా పన్నిన పథకం ప్రకారం వన్యమృగాల వేటకు ఉపయోగించే నాటు తుపాకి ( ఎస్బిఎంఎల్ గన్) తీసుకుని తన భార్య ఛాతీపై సమీపం నుంచి కాల్పులు జరిపాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.తుపాకీ శబ్దం విని ఇంటికి చేరుకున్న కుమారుడు సవర జగదేశ్, రక్తపు మడుగులో తల్లిని, చేతిలో తుపాకీతో ఉన్న తండ్రిని చూసి భయంతో బయటకు వెళ్లి తన మామయ్య సవర నరసింహులుకు సమాచారం ఇచ్చాడు. అనంతరం గ్రామస్తులకు విషయం తెలియజేయబడింది. సమాచారం అందుకున్న సవర నరసింహులు భరణికోట గ్రామానికి చేరుకుని మెలియాపుట్టి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నం.109/2021గా నమోదు చేసి, ఐపిసి సెక్షన్లు 302, 498-ఏ తో పాటు భారత ఆయుధ చట్టం 1959లోని 25, 27 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఈ కేసును సీఐ ఆర్. రవిప్రసాద్ దర్యాప్తు చేసి, పక్కా సాక్ష్యాలను సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారు. అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేయబడింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దువ్వు జగన్నాయకులు సమర్థవంతంగా వాదనలు వినిపించారు.విచారణ అనంతరం నిందితుడిపై నేరం నిరూపితమవడంతో 6వ అదనపు జిల్లా జడ్జి, సోంపేట కోడూరు కిశోర్ బాబు గురువారం తీర్పు వెలువరించారు. నిందితుడు సవర జగ్గారావుకు: ఐపిసి 302 కింద జీవిత ఖైదు మరియు రూ.1,000/- జరిమానా (చెల్లించని పక్షంలో 3 నెలల సాధారణ కారాగార శిక్ష),.అదేవిధంగా ఆయుధ చట్టం సెక్షన్ 25 & 27 ప్రకారం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,000/- జరిమానా (చెల్లించని పక్షంలో 3 నెలల సాధారణ కారాగార శిక్ష) విధించారు.ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి నిందితుడికి శిక్ష పడేలా చేసిన దర్యాప్తు అధికారి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్,పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అభినందించారు.